


# ఏయూ లుక్స్
తెలుగు వార పత్రిక
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A++' Grade
ISO 2001:2015 Certified
aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com
ఫోన్ : 0891-2844000

FEBRUARY 18 - 24, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. M.James Stephen

సంపుటి : 2 | సంచిక : 106 | పేజీలు : 6


# పేటెంట్స్ నమోదులో ఏపీ ముందడుగు

## జాతీయ స్థాయిలో 9వ స్థానం కైవసం
## నోడల్ ఏజన్సీగా వ్యవహారించిన.. ఆంధ్రవిశ్వవిద్యాలయం
## నమోదులో తొలిసారి 1000 మార్కును దాటిన ఆంధ్రప్రదేశ్
## 2022-23 ఏడాదికి గాను 1,445 పేటెంట్స్ నమోదు
## ఇండియా పేటెంట్స్ కార్యాలయం గణాంకాలు వెల్లడించించిన
## ఏయూ ఐపీఆర్ ఛైర్.. ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య హెచ్.పురుషోత్తం
## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** వివిధ పరిశోధనాంశాలపై పేటెంట్స్ నమోదులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందడుగు వేసింది. దేశ ˇవ్యాప్తంగా అత్యధిక పేటెంట్స్ నమోదు చేసిన రాష్ట్రాల జాబితాలో 9వ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఇటీవల పేటెంట్స్ ఇండియా కార్యాలయం విడుదల చేసిన వార్షిక నివేదికను ఆంధ్రవిశ్వవిద్యాలయం డీపీఐఐటీ-ఐపీఆర్ ఛైర్, ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య ప్రొఫెసర్ హనుమంతు పురుషోత్తం వెల్లడించారు. పేటెంట్ ఇండియా విడుదల చేసిన వార్షిక నివేదిక ప్రకారం భారతదేశంలో నివాసితులు, నాన్-రెసిడెంట్లు దాఖలు చేసిన మొత్తం పేటెంట్లు 82,811గా ఉన్నాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ మొదటిసారిగా 1000 పేటెంట్స్ మార్కును దాటిందన్నారు. పేటెంట్స్ నమోదులో ఆంధ్రవిశ్వ విద్యాలయం నోడల్ ఏజన్సీగా వ్యవహారించిన సందర్భంగా ఏపీకి ఈ ఘనత దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. 2022 -23 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ తరపున 1445 పేటెంట్లు

తరువాయి 6లో

## ఐదేళ్లలో 350 శాతం వృద్ధి..


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పేటెంట్స్ నమోదులో గత ఐదేళ్లలో 350 శాతం వృద్ధిని సాధించింది. పేటెంట్స్ నమోదులో వేగవంతమైన ప్రగతి సాకారమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నోడల్ ఏజన్సీగా నియమిస్తూ గతంలో జీఓ నంబర్ 71ను విడుదల చేసింది. దీంతో ఐపీఆర్ ఛైర్ ద్వారా ఆ బాధ్యతలను స్వీకరించి సమర్ధవంతంగా సేవలు అందించడం జరిగింది. పేటెంట్స్ నమోదుపై అవగాహన పెంచే విధంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మార్గనిర్ధేశంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. ఏడాదికి 10 నుంచి 12 సెమినార్లు నిర్వహించడంతో పాటు ఐపీఆర్ ఛైర్ ద్వారా పేటెంట్స్ నమోదు చేసే వారికి అవార్డులు అందజేయడం, పరిశోధక విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఛాంపియన్ క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. దీంతో పాటు ప్రత్యేక ఐపీఆర్ కోర్సును ఆన్‌లైన్ ద్వారా అందుబాటులోకి తెచ్చాం. ఈ కోర్సు ద్వారా 10 వేల మంది విద్యార్థులు శిక్షణ పొందారు. ఐపీఆర్ ద్వారా అందుబాటులోకి తెచ్చిన మూక్స్ కోర్సు ద్వారా 4,500 మంది విద్యార్థులు శిక్షణ పొందారు. త్వరలో పీజీ డిప్లమోతో పాటు ఇంటలెక్చువల్ ప్రోపర్టీ రైట్స్ కోర్సులను ఐపీఆర్ ఛైర్ ద్వారా అందుబాటులోకి తేనున్నాం. దీంతో పాటు పేటెంట్స్ నమోదు, సాధనలో ఏపీ మరింత ప్రగతి సాధించే దిశగా ప్రత్యేక ఐపీఆర్ పాలసీని కూడా రూపొందించి ఉన్నత విద్యాశాఖకు పంపించడం జరిగింది.



త్వరలోనే రాష్ట్రవ్యాప్తం గా విశ్వవిద్యాలయాల్లో ఈ ఐపీఆర్ పాలసీ అందుబాటు లోకి రానుంది. 2018-19 ఏడాదిలో ఏపీలో పేటెంట్స్ నమోదు 321 కాగా 2022-23 ఏడాది నాటికి ఈ సంఖ్య 1445కి చేరింది. దీంతో గత ఐదేళ్లలో ఏపీలో 350 శాతం యాన్యువల్ గ్రోత్ రేట్‌ను సాధించింది. ఏయూ ఐపీఆర్ ఛైర్ ద్వారా అందించిన సేవలే.. ఏపీ సాధించిన ఈ రికార్డు స్థాయి ప్రగతికి నిదర్శనం.

– డాక్టర్ హనుమంతు పురుషోత్తం,
ఛైర్ ప్రొఫెసర్, ఏయూ ఐపీఆర్ ఛైర్

# ఏయూకు "స్ఫూర్తినిచ్చే అందం"



**ఏయూన్యూస్, ఫిబ్రవరి:**
సహజసిద్ధం అందాలకు, ప్రకృతి రమణీయతకు ఆంధ్రవిశ్వ విద్యాలయం ప్రసిద్ధి. నగరానికి పచ్చని మణిహారంగా నిలిచే ఈ విశ్వవిద్యాలయం అందాన్ని మరింత రెట్టింపు చేయడంతో దేశ త్రివిద దళాలది ప్రత్యేకమైన పాత్ర. నేవి, ఎయిర్‌ఫోర్స్, ఆర్మీలలో విశిష్ట సేవలు అందించిన ఎన్నో అద్భుత ఆయుధాలు ఏయూలో కొలువుదీరడమే ఇందుకు నిదర్శనం. తాజాగా రష్యా తయారు చేసిన ఏకే 230 గన్ ఈ జాబితాలో చేరింది. భారత నావికాదళంలో విశిష్ట సేవలు అందించిన ఈ గన్ ఇటీవల విధుల నుంచి పదవీవిరమణ పొందింది. దీంతో ఆ గన్ సేవలను విద్యార్థులకు తెలియజెప్పేవిధంగా భారత తూర్పు నావికాదళం దాన్ని ఆంధ్రవిశ్వవిద్యాలయానికి బహూకరించింది. దీంతో ఏకే 230 గన్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణంలోని ఆ - హబ్ సెంటర్ ఎదుట ఠీవీగా కొలువుదీరింది.

# మానవ మనుగడకు మాతృభాషే వారధి

## ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి
## ఏయూలో మాతృభాషపై అంతర్జాతీయ సదస్సు
## పాల్గొన్న పలువురు తెలుగు భాషా పండితులు

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగం, సమైక్య భారతి, ఆంధ్ర భవన్ (ప్రైమరీ హయ్యర్ సెకండరీ స్కూల్) సంయుక్త నిర్వహణలో ఇటీవల ఘనంగా నిర్వహించారు. ఏయూ తెలుగు విభాగ సమావేశ మందిరంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విశిష్ట అతిధిగా ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు , గౌరవ అతిధిగా శ్రీ తుర్లపాటి నాగభూషణరావు, ఆత్మీయ అతిధులుగా సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి .కన్నయ్య, తెలుగు విభాగ సీనియర్ ఆచార్యులు ఆచార్య జి.యోహాన్‌బాబు ,ఆచార్య వెలమల సిమ్మన్న పాల్గొన్నారు. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి జ్యోతి వెలిగించి ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష మానవ మనుగడకు వారధని, ప్రపంచంలో ఏ జీవికి లేని అద్భుత అవకాశం భాష ద్వారా మానవునికి లభించిందని అన్నారు. మానవుడు తన అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి తరువాయి 2 లో



# మానవ మనుగడకు మాతృభాషే వారధి

▶▶ మొదటి పేజీ తరువాయి

భాషను ఆయుధంగా చేసుకున్నాడని అలా ఆయా ప్రాంతాలలో మాట్లాడే భాషలకు రకరకాల పేర్లు పెట్టుకున్నాడని వీసీ వెల్లడించారు. ఇవన్నీ వారి వారి మాతృ భాషలుగా చెలామణి అవుతున్నాయన్నారు. మాతృభాష సమాజంలో వారిలో ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుకోవటానికి నిర్మితమైన భావ వాహికంగా నిలిచిందన్నారు. అటువంటి మాతృభాషను కాపాడుకోవలసిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్లోబలైజేషన్‌తో ప్రపంచం ఒక కుగ్రామంగా మారిన నేపధ్యం లో మాతృభాషతో పాటు యువత ఇతర భాషలను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు, మాతృ భాషను గౌరవిస్తూనే అభివృద్ధికి బాటలు వేసే ఇతర భాషలను ఆదరించాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ దృక్పధంతోనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విద్యా విధానంలో మాతృ భాషలతో పాటు దేశ, విదేశ భాషలలోను పాఠ్యంశాలను అనువదిస్తూ పాఠ్య పుస్తకాల రూపకల్పనకు నాంది పలకింద న్నారు. మాతృ భాషను విస్మరించిన ఏ వ్యక్తి అభివృద్ధిలోకి రాలేదన్నారు. ప్రాచీన సాహిత్యంలో కనిపించే భీముడు , ప్రహ్లోదుడు , అభిమన్యుడు , కృష్ణుడు లాంటి వారందరూ తల్లి గర్భంలోనే మాతృభాష ఆనవాళ్లను ఆకళింపుచేసుకున్నట్లు చరిత్ర చెబుతోంద న్నారు. అందుకే వారు చరిత్ర ప్రసిద్ధి చెందారనే విషయాన్ని నేటి యువత గమనించాలన్నారు. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న పరిణామాలు, శాస్త్ర సాంకేతిక రంగాలను దృష్టిలో పెట్టుకొని యువత మాతృభాషతో పాటు దేశీయ, విదేశీ భాషల సహకారంతో నైపుణ్యాలను అలవర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహారావు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పదని, ప్రాచీన కాలం నుండే ఘనమైన చరిత్ర కలిగి ఉందని అన్నారు. తెలుగు వర్ణమాలకు మానవ నాడీమండల వ్యవస్థను చైతన్య పర్చగల శక్తి కలదన్నారు. ప్రపంచంలో ఏ భాషకు ఇటువంటి శక్తి లేదన్నారు. ఇటువంటి వైవిధ్య భరిత భాష కాబట్టే ప్రాచీన కాలం నాటి రాజులు, బ్రిటిష్ సామ్రాజ్యాధిపతులు తమ నాణేలపై తెలుగు భాషను ముద్రించుకున్నా రన్నారు. గౌరవ అతిధిగా సీనియర్ జర్నలిస్ (యూకే) తుర్లపాటి నాగభూషణరావు మాట్లాడుతూ భాష సమాజంతో పరస్పర సంబంధం కలిగివుందన్నారు. నిరంతరం మార్పుకు గురి అవుతూనే ఉంటుందన్నారు. అయితే మాతృ భాష మూలలను మర్చిపోకుండా మనుగడ సాగించినప్పుడే జాతి మనుగడ సజావుగా జరుగుతుందన్నారు. చాలా మంది తెలుగు మాట్లాడితే ఏం ప్రయోజనం ఉంటుందనడం చాలా బాధాకరమైన విషయమన్నారు. కన్నతల్లిని నిర్లక్ష్యం చేసిన వ్యక్తి సమాజంలో ఎటువంటి నిరాదరణకు గురౌతాడో మాతృభాషను నిర్లక్ష్యం చేసిన వ్యక్తి అదే గురౌతాడన్నారు. అందుకే మాతృ భాషల పట్ల మమకారం కలిగి అన్యభాషలపట్ల గౌరవం కలిగిఉండాలన్నారు.

ఆత్మీయ అతిధిగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ విద్య ఉమ్మడి జాబితాలో కాకుండా కేంద్ర జాబితాలో ఉండాలని అప్పుడే ప్రాంతీయ భాషలకు పూర్వ వైభవం వస్తుందన్నారు. ఇందుకోసం రాజ్యాంగాన్ని మార్చవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం తెలుగు పరిశోధక విద్యార్థి ఇళ్ళ మురళీధర్ రచించిన అర్ధనూట పదహార్లు, త్రిశతి 25 ప్రదర్శనలు అనే గ్రంథాలను, మల్లిపురం జగదీష్ రచించిన మన్నెం ముచ్చట్లు అనే గ్రంథాలను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు సీనియర్ ఆచార్యులు ఆచార్య జి.యోహాన్ బాబు, సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య , డాక్టర్ ఏ .ఈశ్వరమ్మ ,డాక్టర్ బూసి వెంకటస్వామి , డాక్టర్ కె.రత్నశేఖర్ , డాక్టర్ పెంద్యాల లావణ్య, డాక్టర్ ఏ.వెంకటేశ్వర్లు విభాగ పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ముగింపు సభలో పాల్గొన్న రిజిస్ట్రార్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** వ్యక్తిత్వ వికాసానికి మాతృభాష దోహదపడు తుందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ అన్నారు. సదస్సు ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం మార్కుల కోసం తెలుగు భాషను చదవడం సరికాదన్నారు. మనోవికాసాన్ని పెంపొందించే శక్తి మాతృభాషకు ఉందన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు నేర్చుకునేందుకు, వాడుక భాషగా మాట్లాడేందుకు ప్రాధాన్యమివ్వాలన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను మాతృభాషతో పరిరక్షించుకోవడం వీలవుతుందన్నారు. రచన జర్నలిజం కళాశాల ప్రిన్సిపల్ రేవూరి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు చదివిన వారికి అపార అవకాశాలు ఉన్నాయన్నారు. తెలుగులో మాస్టర్ డిగ్రీతో పాటు పరిశోధనలు చేసే విద్యార్థులు ఎలాంటి అందోళన చెందనవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఏయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, సమైక్య భారతి సమన్వయకర్త పి.కన్నయ్య, జి.నాగేశ్వరరావు, డాక్టర్ బి.వెంకటస్వామి, విభాగ ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# నిస్వార్థ జీవనాన్ని అలవరుచుకోవాలి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ప్రతి ఒక్కరూ నిస్వార్థ జీవనాన్ని అలవరుచుకోవాలని బౌద్ధ గురువు, నేపాల్‌కు చెందిన సెంటర్ ఫర్ రైట్ వ్యూ మెడిటేషన్ వ్యవస్థాపకుడు ఆచార్య దమ్మపాల గురూజీ అన్నారు. ఇటీవల ఏయూ తత్వశాస్త్ర విభాగాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులకు మెడిటేషన్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. మెడిటేషన్ ద్వారా వ్యక్తిగత ఏకాగ్రత సాధ్యమవుతుందన్నారు. దీంతో విద్యార్థులు చదువే పాఠాలను ఆకళింపు చేసుకోవడం, చదివిన పాఠాలను గుర్తుంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు సమాజంపై పట్ల సరైన అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. బుద్ధుని చరిత్ర, జీవన విధానాలు తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు, విభాగాధిపతి ఆచార్య వి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



# ఈ వారం డాక్టరేట్లు

## ఇంగ్లీష్‌లో పార్వతీకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి పార్వతీ ఇండూరికి డాక్టరేట్ లభించింది. ఏయూ ఇంగ్లీష్ విభాగంలో 'ఉమెన్ ఇన్ ద నవల్ ఆఫ్ సుధమూర్తి – ఏ సెలక్ట్ స్టడీ' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా పార్వతీ ఇండూరి వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ప్రసన్న శ్రీ పర్యవేక్షణలో పార్వతీ ఇండూరి పరిశోధనలు సాగాయి. పార్వతీ ఇండూరి పరిశోధనలకు ఆచార్య నాగహనుమాన్ సబ్జెక్ట్ ఎక్స్‌ఫర్ట్‌గా వ్యవహారించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు పార్వతీ ఇండూరికు అభినందనలు తెలియజేశారు.

## సివిల్‌లో ప్రసన్నకుమార్‌కు డాక్టరేట్




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి గేదెల ప్రసన్న కుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో ' ఎఫెక్ట్ ఆఫ్ కోలైడల్ సిలికా ఆన్ స్ట్రెంగ్త్ అండ్ డురబులిటీ ప్రొపర్టీస్ ఆఫ్ ఎం20 అండ్ ఎం 40 గ్రేడ్స్ ఆఫ్ కాంన్షన్‌ట్రేట్ ' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా ప్రసన్న కుమార్ వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య కె.రాజశేఖర్ పర్యవేక్షణలో ప్రసన్న కుమార్ పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు ప్రసన్న కుమార్‌కు అభినందనలు తెలియజేశారు.

## వెంకటేశ్వరరెడ్డికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి సీహెచ్ వెంకటేశ్వరరెడ్డికి డాక్టరేట్ లభించింది. ఏయూ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ విభాగంలో 'ఏ స్టడీ ఆన్ గ్రౌండ్ వాటర్ క్వాలిటీ ఇన్ సబ్ అర్బన్ జోన్ 5 ఆఫ్ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పోరేషన్, ఆంధ్రప్రదేశ్, ఇండియా' అనే అంశంపై చేసిన పరిశోధనలకు గాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా వెంకటేశ్వరరెడ్డి వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య ఏ.జే.సాల్మన్‌రాజు పర్యవేక్షణలో వెంకటేశ్వరరెడ్డి పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు వెంకటేశ్వరరెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## మానసిక ఆరోగ్యంపై
# ప్రతిఒక్కరూ దృష్టిసారించాలి




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** మానసిక ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ దృష్టిసారించాలని సైకాలజిస్ట్ మౌనికరావు అన్నారు. ఏయూ జాతీయ సేవా పథకం సమావేశ మందిరంలో ఇటీవల ప్రోగ్రాం అధికారులకు అదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎంపవర్' కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్య శిక్షణపై ఆమె మాట్లాడారు. వ్యక్తుల ఆలోచనలు. ఉద్రేకాలు, ఆప్యాయతలు, ప్రవర్తన వైఖరులు మానసిక ఆరోగ్యాన్ని సూచిస్తాయన్నారు. మానసిక ఆరోగ్యంపై అవగాహన వల్ల ప్రజలు తమ శక్తి సామర్థ్యాలను పూర్తిగా తెలుసుకుని వాటిని పూర్తిస్థాయిలో సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఎంపవర్ కార్యక్రమం స్టేట్ కో- ఆర్డినేటర్ బి.సుధాకరరావు మాట్లాడుతూ ఒత్తిడిని తట్టుకుని మాట్లాడడం అధిగమించే విధానాలను వివరించారు. ఏయూ ఎన్ఎస్ ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ యువత ఎదుర్కొనే మానసిక సమస్యలకు తగిన పరిష్కారాలు చూపడం, మార్గనిర్దేశం చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ దిశగా అధ్యాపకులు, స్వచ్ఛంద సంస్థలు సేవలు అందించాలని కోరారు. అనంతరం ప్రొగ్రాం అధికారులకు ఎంపవర్ కార్యక్రమ నిర్వాహకులు శిక్షణ సామగ్రితో కూడిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం విశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కృష్ణమోహన్‌కు
# జాతీయ పురస్కారం




**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఓఎస్‌డీ ఆచార్య వి.కృష్ణమోహన్‌కు జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది. హిందుస్థాన్ టైమ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో 2023 సంవత్సరానికి గాను ఆయన్ని టాప్-10 ప్రొఫెసర్స్ షేపింగ్ మైండ్స్ ఇన్ ఇండియా పురస్కారంతో సత్కరించింది. దేశ వ్యాప్తంగా 10 మందిని ఆచార్యులను ఆ సంస్థ ఎంపిక చేసి ఈ పురష్కారాలను ప్రధానం చేసింది. ఇటీవల ఈ పురష్కారం అందుకున్న ఆచార్య కృష్ణమోహన్ ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డితో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. దీంతో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆచార్య కృష్ణమోహన్‌కు అభినందనలు తెలియజేశారు. ఇప్పటికే పలు జాతీయ అవార్డులను అందుకున్న ఆచార్య కృష్ణమోహన్ రానున్న రోజుల్లో మరింత ఉన్నతస్థానాలకు వెళ్లాలను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూను సందర్శించిన యూరోపియన్ కమీషన్ సభ్యులు

**వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో మర్యాద పూర్వకంగా భేటి**

**ఏయూ యోగా విలేజ్‌ను సందర్శించిన కమిషన్ సభ్యులు**



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని యూరోపియన్ కమీషన్ సభ్యులు ఇటీవల సందర్శించారు. ముందుగా ఏయూలో యూరోపియన్ కమీషన్ సహకారంతో మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగంలో నిర్వహిస్తున్న పరిశోధన ప్రాజెక్టుల ప్రగతి, పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డితో స్పెయిన్‌లోని ఒవిడో విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జోస్ అకునా, సైప్రస్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జార్జియోస్ జార్జియో, గ్రీస్‌లోని అర్కిపెలోగోస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెరైన్ కన్జర్వేషన్‌కు చెందిన డాక్టర్ బిట్రీజ్ టింటోర్‌లు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో ఏర్పాటు చేసిన మెరైన్ మోనిటరింగ్ లేబొరేటరీ ఎంతో అత్యుత్తమ ప్రగతిని, పనితీరును కనభరు స్తోందంటూ సంతోషం వ్యక్తంచేశారు. ఏయూ పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణంతో తమకు ఎంతో నచ్చిందని వీసీ ప్రసాదరెడ్డికి తెలిపారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ నూతన ఆలోచనలతో పనిచేసే దిశగా యూరోపియన్ కమీషన్ సభ్యులను ఆహ్వానించారు. ఏయూలో ఎంటర్‌ప్యూనర్‌షిప్‌ను ప్రోత్సహిస్తూ నిర్వహిస్తున్న స్టార్టప్ ఎకోసిస్టం, సిఓఈ తదితర వసతులను వారికి వివరించారు. శాస్త్ర, పరిశోధన రంగాలతో పాటు ఏయూ కళలు, సోషల్ సైన్సెస్‌కి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న విధానం వారికి తెలియజేశారు. ఏయూకు ప్రత్యేకతను తీసుకువచ్చే విధంగా నిర్వహిస్తున్న ఫైన్ ఆర్ట్స్, డాన్స్-మ్యూజిక్, డాల్బీ స్టూడియో వంటి వసతులను వారికి వివరించారు. ఏయూలో యోగా కేంద్రాన్ని తాము సందర్శిస్తామని ఆచార్య జార్జియోస్ కోరారు. యోగా విలేజ్‌ను సందర్శించడం, అక్కడ అందించే ప్రత్యేకమైన సహజ ఆహారాన్ని సైతం వారికి అందించే ఏర్పాట్లు చేయాలని వీసీ అధికారులకు సూచించారు. అనంతరం యూరోపియన్ కమీషన్ ప్రతినిధులను వర్సిటీ తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఎంఎల్ఆర్ విభాగాధిపతి ఆచార్య పి.జానకీరామ్, ఆచార్య ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపకరిస్తాయని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అన్నారు. ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం పక్కన కొత్తగా అభివృద్ధి చేసిన షటిల్ కోర్టును ఇటీవల ఆయన ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల కార్యాలయం సిబ్బంది తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా తీర్చి దిద్దడంపై వీసీ సంతోషం వ్యక్తం చేశారు. వర్సిటీలో మరిన్ని క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేస్తామన్నారు విద్యతో సమానంగా విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు, ఏయూ స్పోర్ట్స్ బోర్డ్ డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్, స్పోర్ట్స్ విభాగాధిపతి ఆచార్య పల్లవి, ఆర్ట్స్ కళాశాల చీఫ్ వార్డెన్ ఆచార్య వీర్రాజు, ప్రిన్సిపాల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ఏయూతో సంయుక్తంగా ప్రాజెక్టులు నిర్వహించండి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో సంయుక్తంగా పరిశోధన ప్రాజెక్టులను నిర్వహించాలని అమెరికాకు చెందిన ఈటాన్ రీసర్చ్ ల్యాబ్ సీనియర్ ప్రిన్సిపల్ ఇంజినీర్ డాక్టర్ విజయ్ భావరాజుని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి కోరారు. ఇటీవల ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించిన విజయ్ భావరాజు ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. క్రిటికల్ టెక్నాలజీస్, ఏయూ నిర్వహిస్తున్న స్టార్టప్స్‌కు తాను అడ్వైజర్‌గా సేవలు అందిస్తానంటూ ఆయన సుముఖత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ పరిశోధనల్లో సంయుక్త భాగస్వామ్యంతో పనిచేయాలని ఆహ్వానించారు. వర్సిటీ తరపున డాక్టర్ విజయ్ భావరాజుని సత్కరించారు. అనంతరం ఎలక్ట్రిక్ ఇంజనీరింగ్ విభాగంలో విద్యార్థులను ఉద్దేశించి 'ఛాలెంజెస్ ఇన్ మోడరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ ఇన్ ద ఎమర్జింగ్ క్లైమేట్ ఇష్యూస్' అనే అంశంపై ప్రసంగించారు. విభాగ ఆచార్యులతో పరిశోధన రంగంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలపై చర్చించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.మల్లికార్జునరావు, బీఓఎస్ ఛైర్మన్ ఆచార్య కె.రమాసుధ పాల్గొన్నారు.

## హల్ట్ ప్రైజ్ క్యాంపస్ పోటీల్లో

# ఏయూ విద్యార్థుల ప్రాజెక్ట్‌కు 2వ స్థానం

**ఏయూ న్యూస్, ఫిబ్రవరి :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నిర్వహించిన హల్ట్ ప్రైజ్ క్యాంపస్ ప్రోగ్రాంలో ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు సత్తాచాటారు. విశ్వవిద్యాలయాల క్యాంపస్ కళాశాలల స్థాయిలో జరిగిన ఈ స్టార్టప్‌ల పోటీలలో ఏయూ మహిళ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు డి.రేష్మ, యు.దేవకి, బి.వింధ్య, జి.భవానిదేవిలు రైలు ప్రమాదాల నివారణకు రూపొందించిన ప్రత్యేక ప్రాజెక్టుకు ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పార్మా కళాశాల వేదికగా ఈ స్టార్టప్ పోటీలు ఇటీవల జరిగాయి. వివిధ కళాశాలల నుంచి 53 టీమ్‌లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఇందులో భాగంగా దేశంలో అతిపెద్ద సమస్యగా ఉన్న రైలు ప్రమాదాలను నివారిస్తూ, ప్రజల ప్రాణాలను పరిరక్షించే దిశగా ఏయూ విద్యార్థులు ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. రైలు వేగంగా వెలుతున్న సమయంలో ప్రమాదాలను ముందుగానే గుర్తించి సెన్సార్ ద్వారా డ్రైవర్‌కు సమాచారం అందించే విధంగా సాంకేతికత ఉపయోగించి ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రత్యేక్ టూల్‌ను తయారు చేశారు. దీంతో వీరి ప్రాజెక్టుకు ఈ పోటీల్లో ద్వితీయ స్థానం లభించింది. ఈ సందర్భంగా సదరు విద్యార్థులను ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి ఇటీవల తన కార్యాలయంలో అభినందించారు. భవిష్యత్‌లో ఇలాంటి మరిన్ని ఆవిష్కరణలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె.భట్టి, ఆచార్య వి.కృష్ణమోహన్, డాక్టర్ ఎస్.అరుణ, డాక్టర్ ఎస్.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.




## హల్ట్ ప్రైజ్ రావడం ఆనందంగా ఉంది



ఆంధ్రాయూనివర్శిటి ఫార్మాసిటికల్ సైన్స్ సెమినార్ హాల్లో ఆన్ క్యాంపస్ ప్రోగ్రాం ఫిబ్రవరి 18న జరిగింది. హాల్ట్ ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమం లో పార్టిసిపెంట్‌గా 53 టీంలు పాల్గోన్నాయి. ఈటీంల్లో ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ డిపార్ట్‌మెంట్ ద్వారా మూడవ సంవత్సరం చదుతున్న మాకు ద్వితీయ స్థానంలో లభించింది. ఎరాడికేషన్ ఆఫ్ ట్రైన్ ఏక్సిడెంట్స్ పై మేము ఒక స్టార్టప్‌ను తయారు చేసాం. సెన్సాస్ యూజ్ చేసి ప్రమాదాలు నివారణకు మేము సాంకేతిక పరిజ్ఞానంతో ట్రైన్ డ్రైవర్‌కి ముందే సమాచారం తెలియజేసే విధంగా టూల్‌ని రూపొందించాం. మాకు మా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి గారు, ప్రిన్సిపాల్ మేడమ్ ఆచార్య ఎస్.కె.భట్టి, ఈసిఈ విభాగం హెడ్ డాక్టర్ ఎస్.అరుణ మేడమ్, డాక్టర్ రమాదేవి మేడమ్ మాకు ప్రోత్సాహం కల్పించి ప్రాజెక్టు చేయడానికి అవకాశం కల్పించారు. ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

– జి.భవానీ దేవి, ఈసిఈ విద్యార్థిని

## విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహం అవసరం



ఆంధ్రాయూనివర్శిటి కాలేజ్ ఆఫ్ ఉమెన్స్ ఇంజనీరింగ్‌లో ఈసిఈ తృతీయ సంవత్సరం చదుతున్నాను. మా టీచర్లు ప్రోత్సాహంతో స్టార్టప్ ప్రోగ్రామింగ్ చేశాం. ఎరాడికేషనన్ ఆఫ్ ట్రైన్ ఏక్సిడెంట్స్‌పై మా పరిజ్ఞానం ఉపయోగించి ప్రాజెక్టును తయారు చేశాం. ప్రస్తుత పరిస్థితుల్లో కొండ ప్రాంతాల్లో రాళ్లు పట్టాలపై పడడం వలన చాలా రైల్లు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఇలాంటి ప్రమాదాలను ముందుగా తెలుసుకుని ఆ ప్రమాదాలను నివారించడానికి సెన్సార్ తయారు చేశాం. ఈ సెన్సార్ రైల్వే స్టేషన్‌కు, ట్రైన్ డ్రైవర్‌కు ముందుగా సమాచారం అందిస్తుంది. ఈ స్టార్టప్ ప్రోగ్రాం వలన మాకు ద్వితీయ స్థానం లభించడం ఆనందంగా ఉంది. మాకు ప్రోత్సాహం కల్పించిన వీసీ ప్రసాదరెడ్డిగారు, ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె. భట్టి మేడమ్, ఈసిఈ హెడ్ డాక్టర్ అరుణ, డాక్టర్ రమావేవి మేడమ్‌కు మా అభినందనలు తెలియజేస్తున్నాం.

– డి.రేష్మ, ఈసిఈ విద్యార్థిని

## విద్యార్థులు ప్రతిభ సాదించినప్పుడే.. ఆచార్యులకు సంతోషం



ఆంధ్రాయూనివర్శిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఈసిఈ మూడవ సంవత్సరం చదువుతున్న ఏయూ విద్యార్థులు అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టార్టప్ తయారుచేసి హల్ట్ ప్రైజ్ సాదించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ ఫార్మా కళాశాల సెమినార్ హాల్లో 2023 -24 ఆన్ క్యాంపస్ ప్రోగ్రామ్ లో పార్టిసిపెంట్‌గా తమ విద్యార్థులు పాల్గోని హ్యూమన్ రీసోర్సెస్ హల్ట్ ప్రైజ్ పౌండేషన్ డైరెక్టర్ నుంచి ద్వితీయ స్థానం ప్రైజ్ అందుకున్నారు. ముఖ్యంగా ఈసిఈ విద్యార్థులు రైలు ప్రయాణించే సమయంలో ప్రమాదాలు నివారించేందుకు సెన్సార్ ద్వారా తెలుసుకుని రైలు ప్రమాదం జరగగుండా కాపాడే విధంగా ప్రాజెక్టు స్టార్టప్ ను తయారు చేసి విద్యార్థులు ప్రజెంట్ చేసారన్నారు. ఈ ప్రాజక్టుకు ద్వితీయ స్థానంలో నిల్చారని తెలిపారు. ఇక్కడ ఎంపికయిన వారు ముంబాయిలో జరిగే హల్ట్ కార్యక్రమానికి వెళతారన్నారు. ఈ విద్యార్థులను మిగతా విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే క్యాంపస్ లో స్టార్టప్ ప్రోగ్రామ్‌లు తయారు చేసే విధంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి అందింస్తున్న సేవలు ప్రశంసనీయం. ఆయని ఆయాంలో ఆ హబ్, ఇంకుబేషన్ సెంటర్లుతో పాటు విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో విశేషమైన కృషి చేసారు. అలాగే క్యాంపస్ ను అభివృద్ది చేసి అంతర్జాతీయ యూనివర్శిటిలు దీటుగా భవనాలు నిర్మాణం, హాస్టల్స్, రహాదారులు, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించి క్లీన్ క్యాంపస్ గా తయారు చేసిన ఘనత వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి దక్కుతుంది. నాక్‌లో ఎ ప్లస్‌ప్లస్ ర్యాంకు సాదించి వర్సిటిని జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకువచ్చారు.

– ఆచార్య ఎస్.కె. భట్టి, ప్రిన్సిపల్, ఏయూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల

## నూతన స్టార్టప్స్‌పై విద్యార్థులు దృష్టిసారించాలి



ఆంధ్రాయూనివర్శిటి మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అందరూ ప్రాజెక్టులు చేసే విధంగా సహాకారం అందిస్తాం. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి గారికి స్టార్టప్స్ పై మంచి అవగాహన ఉండటంతో ఎక్కడా లేని విధంగా ఇంకుబేషన్ సెంటర్, ఆ హబ్, వంటి మౌలిక సదుపాయాలు ఏయూ కల్పించారు. వీటిని విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి రెండవ సారి వైస్ ఛాన్సలర్ గా నియమితులయినందుకు సంతోషంగా ఉంది. నాలుగేళ్లలో ఏయూ క్యాంపస్ రూపురేఖలు పూర్తి గా ఆయన మార్చివేశారు. అంతర్జాతీయ స్థాయిలో క్యాంపస్ తయారు చేసిన ఘనత వీసీ ప్రసాదరెడ్డి గారికే దక్కింది. ఆలాగే నాక్ ఎ ప్లస్ ప్లస్ సాదించేందుకు వీసీ గారు అహర్నిశలు కృషి చేశారు. ఈ అచీవ్‌మెంట్ లో రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ వీసీ సార్‌కు అండగా ఉండి వర్సిటికి మంచి ర్యాంకు రావడంలో కీలకపాత్ర పోషించారు. అలాగే 70 ఎకరాలుకుపైగా క్రీడా మైధానం రూపుదిద్దారు. విద్యార్థులకు క్రీడా స్థలం ఏర్పాటు చేసారు. పోలమాంబ గుడి వద్ద కోట్లాది విలువ చేసే స్థలాన్ని కూడా ఏయూ అధీనంలోకి తెచ్చి విద్యార్థులుకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు చేపట్టారు. వర్సిటీలో ఉన్న సౌకర్యాలను వినియోగతించుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణలు సృషించాలి.

– డాక్టర్ ఎస్. అరుణ, ఈసీఈ విభాగాధిపతి, మహిళా ఇంజనీరింగ్ కళాశాల

## ఏయూలోని సౌకర్యాలు విద్యార్థులు వినియోగించుకోవాలి



ఆంధ్రాయూనివర్శిటిలో విద్యార్థులకు ప్రాజెక్టులు నిర్వహణకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి గారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఏయూ లో స్టార్టప్‌లు ప్రాజెక్టులు నిర్వహించడానికి వీసీ ప్రోత్సహాం విద్యార్థులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుంది. ఇలాంటి ప్రాజెక్టులు చేయడానికి ఐడియా కావాలని విద్యార్థులు వచ్చినప్పుడు వివిధ స్టార్టప్స్‌లు గురించి వివరించాం. చివరికి ట్రైన్ ప్రమాదాలు ప్రస్తుతం జరుగుతున్న నేపథ్యంలో వాటిపై స్టార్టప్ తయారు చేయాలని విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఈ నేపధ్యంలో వారంతా కలిసి ఈ ఏరాడికేషన్ ఆఫ్ ట్రైన్ ఏక్సిడెంట్స్ ప్రాజెక్టును చేసేందుకు నిర్ణయించుకున్నారు. ప్రాజెక్టు విజయవంతంగా చేసి ఏయూలో హాల్ట్ ప్రైజ్‌లో ద్వితీయ స్ధానంలో నిలిచారు. మరింత మంది వర్సిటీ విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రాజెక్టులు చేయాలి.

– డాక్టర్ రమాదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈసిఈ

## ఏయూలో చదవడంతోనే ఈ అచీవ్‌మెంట్



ఆంధ్రాయూనివర్శిటి కాలేజ్ ఆఫ్ ఉమెన్ ఇంజనీరింగ్‌లో ఈసిఈ మూడవ సంవత్సరం చదువుతున్నాను . మేము ఇక్కడ చదవడం వలన స్టార్టప్స్ గురించి తెలిసింది. ఇటీవల జరిగిన స్టార్ట్‌ప్ ప్రోగ్రాం లో మా టీం ద్వితీయ స్థానం పోందగలిగాం. ముఖ్యంగా హాల్ట్ ప్రైజ్ లో ప్రోగ్రాంలో స్థానం సాదించడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి అచీవ్‌మెంట్ సాదించామంటే మా ఆంధ్రాయూనివర్శిటి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిగారు, ప్రిన్సిపాల్ ఎస్కె భట్టి మేడమ్, ఈసిఈ హెడ్ డాక్టర్ అరుణ మేడమ్, డాక్టర్ రమాదేవి ప్రోత్సాహం వలనే. ఇందుకు వారికి మా కృతజ్ఞతలు. మరిన్ని ప్రాజెక్టుల్లో ఇండివిద్యువల్ గా ప్రతిభ సాదించాలని మా కోరిక. అలాగే మమ్మల్ని ఈ ప్రాజెక్టు కోసం అహర్నిసలు ప్రోత్సాహం కల్పించిన మా ఆచార్యులు అందరికీ కృతజ్ఞతలు.

– బీవీ విధ్య , ఈసీఈ విద్యార్థిని

## ఏయూలో ఇంకుబేషన్ సెంటర్ ఎంతో ఉపయోగం



ఆంధ్రాయూనివర్శిటిలో ఇంకు బేషన్ సెంటర్ ఏర్పాటు చేసిన ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి ముందుచూపు ఎంతో అభినంద దాయకం. వైస్ ఛాన్సలర్ సర్ విద్యార్థులకు ఏంకావాలో వాటిని క్యాంపస్ లో ఏర్పాటు చేసారు. అందువలన మేము స్టార్టప్ ద్వారా ఈ అచీవ్ మెంట్‌కు చేరాం. ఇలాంటి ప్రాజెక్టులు ఇండివిద్యువల్‌గా సాదించాలని మా కోరిక. ఇందుకు అనుగుణంగా ప్రయత్నిస్తున్నాం. ఎందుకంటే వేరే సంస్థలకు జాబ్‌లు కు వెళ్లడం కాదు, జాబ్‌లు ఇచ్చే స్థాయికి విద్యార్థులు ఎదగాలని వీసీ గారు సూచించారు. అందుకే మేము ఉన్నత స్థాయికి ఎదగాలని స్వయం కృషితో అభివృద్ధికి బాటలు వేసుకుంటున్నాం. ఎరాడికేషన్ ఆఫ్ ట్రైన్ ఏక్సిడెంట్స్ పై స్టార్టప్ లో ద్వితీయ స్థానం సాదించాం. మా ఆచార్యులు, ప్రిన్సిపల్ మేడమ్ పూర్తి ప్రోత్సాహం అందించారు.

– యు.దేవకి , ఈసిఈ విద్యార్థిని

## కృత్రిమ మేధాతోనే భవిష్యత్ పురోగతి



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** కృత్రిమ మేధతో వ్యవసాయం, ఇతర రంగాలు పురోగతి సాధిస్తున్నాయని ఏయూ వీసీ ప్రసా దరెడ్డి పేర్కొన్నారు. జ్ఞానాపురం దరి సెయింట్ జోసెఫ్ కళాశాల వృక్షశాస్త్ర విభాగం, ఐక్యూఏసీ సహకారంతో రెండు రోజుల జాతీయ సదస్సును జ్యోతి వెలి గించి ప్రారంభించి మాట్లాడారు. బయోలా జికల్ సైన్స్ స్ విద్యార్థులు ఆవిష్కరణలపై దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయ పరిశోధన సంస్థ సహ సంచాలకులు డాక్టర్ పి.వి. కె. జగన్నాథరావు మాట్లాడుతూ పంట అనంతర దిగుబడిలో నష్ట నివారణకు గురించి వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ షైజీ, ఏయూ వీసీ ప్రసాదరెడ్డి సావనీ ర్ను ఆవిష్కరించారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ కె. మాణిక్యకుమారి, కమిటీ సభ్యులు డాక్టర్ పద్మసుందరి, సిస్టర్ హేమ, వివిధ యూనివ ర్సిటీల ఆచార్యులు పాల్గొన్నారు.

## పేటెంట్స్ నమోదులో ఏపీ ముందడుగు

▶▶ మొదటి పేజీ తరువాయి

దాఖలయ్యాయన్నారు. 2021-22 ఏడాదిలో 934 పేటెంట్లు నమోదైనట్లు వెల్లడించిన ఆయన గత ఏడాది తో పోలిస్తే ఈ ఏడాది 55 శాతం వృద్ధి రేటును ఆంధ్రప్రదేశ్ నమోదు చేసిందన్నారు. దీంతో 2021-22 ఏడాది పేటెంట్స్ నమోదులో దేశవ్యాప్తంగా 10వ స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ 2022-23 ఏడాదికి గాను 9వ స్థానంలో నిలిచి సత్తాచాటిందన్నారు. దేశవ్యాప్త పేటెంట్స్ నమోదులో వరుసగా తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, పంజాబ్ వరుసగా 7686, 5626, 5564, 5408, 3405 పేటెంట్ నమోదు చేసి తొలి ఐదు స్థానాల్లో నిలిచాయన్నారు. ఆంధ్రప్రదేశ్ సాధించిన పురోగతి, విజయంతో పాటు పేటెంట్స్ ఫైలింగ్‌లో నోడల్ కార్యాలయంగా ఏయూ అందించిన సేవలను వివరించారు. ఈ ర్యాంకు సాధనలో నోడల్ ఏజెన్సీగా ఆంధ్ర విశ్వవిద్యాలయం పోషించిన పాత్రను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి కొనియాడారు. ఈ మేరకు ఆయన తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, డిపిఐఐటి-ఐపిఆర్ ఛైర్ ద్వారా ఆచార్య పురుషోత్తం సాధించిన సేవలు ప్రశంసణీయమన్నారు. రానున్న రోజుల్లో ఏపీతో పాటు ఆంధ్రవిశ్వవిద్యాలయం పేటెంట్లు సాధనలో రికార్డులు సృషించాలని ఆకాంక్షించారు.

## జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ



**ఏయూ న్యూస్, ఫిబ్రవరి:** ఆంధ్ర విశ్వ విద్యాలయం ఫిలాసఫీ విభాగం ఆధ్వర్యంలో మార్చ్ నెల 27 , 28 తేదీలలో “ది ఎవల్యూషన్ అఫ్ రిలీజియస్ థాట్ - మోడరన్ పర్స్పెక్టివ్స్ ఆన్ అంచిఎంత్ ట్రెడిషన్స్” అనే అంశంపై నేషనల్ సెమినార్ నిర్వహించనున్నట్లు ఫిలాసఫీ విభాగాధిపతి ఆచార్య వి.వెంకటరావు తెలిపారు. ఈ మేరకు ఈ నేషనల్ సెమినార్ కు సంబందించిన బ్రోచర్‌ను ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి చేతుల మీదగా ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇలాంటి అంశాలపై జాతీయ స్థాయి సెమినార్లు విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తాయని ఈ సందర్భంగా వీసీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, డాక్టర్ బి.వెంకటస్వామి, ఆచార్యఎం.వి.క్రిష్ణయ్య, విన్సేంట్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం



స్వర్గీయ వైఎస్సార్ రాష్ట్రాభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఏయూ వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల ఏయూలోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. విద్యార్థులను ఉన్నత చదువులు దిశగా ముందుకు నడిపించేందుకు, రాష్ట్ర ప్రజలను సంపూర్ణ ఆరోగ్యం దిశగా నడిపించేందుకు ఆయన ప్రవేశపెట్టిన ఫీజురియంబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్ఆర్ అభిమానులు దళాయి త్రినాథ్‌రెడ్డి, బర్ల మంగరాజు, ఎం.రాంబాబు, మద్ది లక్ష్మణరెడ్డి, పీతల కనకరాజు, దువ్వి పోలరావు, ఉటగడ్డ శ్రీను, విజయ్, నీలాపు ఈశ్వరరావు, అప్పలరాజు, శ్రీను, రమేష్, సురేష్, సీహెచ్ రమణ, నాగరాజు, ఏఆర్ అప్పలనాయుడు, ఎం.అప్పలనాయుడు, ఎర్రజిరెడ్డి, రాంబాబు, మధు, బి. నాగరాజు, అప్పలరెడ్డి, ఎల్‌హెచ్ శ్రీను, చిట్టి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422